జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 6-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 266 పేజీలు: 4 వెల: రూ.7

* అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో కొందరు సిబ్బంది విమర్శలు * టిక్కెట్ల రగడ, తదితర అంశాలపై మంటగలుస్తున్న ఆలయ ప్రతిష్ట * గ్రూపులుగా విడిపోయిన ఆలయ సిబ్బంది, అర్చకులు * చోద్యంచూస్తున్న ఆలయాధికారులు, దేవదాయ శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు * అక్రమ వసూళ్లపై ఆరా తీసిన దేవదాయ శాఖ డీడీ శోభారాణి

స్వామి.. పట్టించుకోవేమి?

శ్రీకాకుళం క్రైం, మార్చి 5 (వార్త): అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రతిష్టను కొందరు ఆలయ సిబ్బంది మంటగలుపుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిబ్బంది, అధికారులు, అర్చకుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అధిపత్య పోరు కోసం కొందరు వర్గాలుగా విడిపోయారు. ఆదివారం వస్తే చాలు.. కాసులు కూడబెట్టుకుందామని ఒకరు, అధికారుల అండదండలు ఉంటే చాలు పెత్తనం సాగించవచ్చని మరొకరు.. ఇలా కొందరు సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరిస్తుండడం వల్ల ఆలయ ప్రతిష్ట మసకబారుతోంది. అరసవల్లి రథసప్తమి సందర్భంగా వీఐపీ టిక్కెట్ల విషయంలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని అందులో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే రచ్చకెక్కారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో సైతం హల్‌చల్ చేశాయి. అలాగే సూర్యనారాయణస్వామి ప్రసాదం పంపిణీ జరుగుతున్న తీరుపై కూడా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రసాదాల పంపిణీకి సంబంధించిన నూతన భవనం నిర్మాణం జరుగుతోంది.

అయితే ప్రస్తుతం ప్రసాదం పంపిణీ మరుగుదొడ్ల సమీపంలో జరుగుతుండడం పట్ల ఓ భక్తులు ఆలయాధికారులపై నిలదీశారు. దీంతో మౌనమే వారి సమాధానమైంది. ఇది కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. భవన నిర్మాణం పూర్తయ్యేంత వరకూ ఆలయం లోపల ప్రసాదాల పంపిణీ చేయాలన్న డిమాండ్ అధికమైంది. ఇక ఆలయాధికారులు, అర్చకులు సైతం సామాన్య భక్తులను పట్టించుకోవడం లేదని, వీఐపీల సేవలకే పరిమితమైపోతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. గతంలో ఆలయంలో రోజువారీ వేతన సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడిన విషయం కూడా రచ్చరచ్చ అయింది. ఆలయ సీనియర్ సహాయకుడిగా పని చేసిన కె.కృష్ణమాచార్యులపై పెద్ద ఎత్తున్న ఫిర్యాదులు కూడా వెళ్లాయి. పలువురు అధికారులు విచారణ కూడా చేపట్టారు. ఆదిత్యాలయం నుంచి విశాఖపట్నం కరకచెట్టు పోలమాంబ ఆలయానికి బదిలీ చేసి.. అనంతరం విధుల నుంచి తప్పించారు. ఆయనపై వచ్చిన అభియోగాలకు సంబంధించి తుది విచారణ బాధ్యతలను ఉన్నతాధికారులు విశాఖపట్నం కనకమహాలక్ష్మి ఆలయ ఈవో శోభారాణికి అప్పగించారు. అందులో భాగంగా ఆమె ఆలయంలో బుధవారం విచారణ చేపట్టారు. రోజువారీ వేతన సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారు చెప్పిన విషయాలను రాతపూర్వకంగా నమోదు చేశారు. విచారణ నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలిపారు. కాగా, ఆలయంలో సిబ్బందిపై విమర్శలు వ్యక్తమవుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

సంగీత విద్వాంసుడు

చిట్టిబాబు కన్నుమూత

శ్రీకాకుళం, మార్చి 5 (వార్త): లలిత సంగీతమే జీవిత గమ్యంగా భావించిన తపస్సి, అసమాన హార్మోనియం వాయిద్య కళాకారులు, సిక్కోలు లలిత సంగీత మేరువు సిక్కోలు బందారు చిట్టిబాబు బుధవారం తన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఆయన సహచరులు, గాయకులు నిక్కు అప్పన్న, రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు, తరణి కృష్ణ సంస్థ అధ్యక్షులు మండా శ్రీనివాసరావు,, ఉపనిష్మందిరం గౌరవ అధ్యక్షుడు గుమ్మ నగేష్, సుమిత్రా కళా సమితి అధ్యక్షులు ఇప్పిలి శంకర్ శర్మ, రంగస్థల కళాకారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఎల్.రామలింగస్వామి,, చిట్టి వెంకటరావు, పన్నాల నరసింహమూర్తి, గాయకులు కేఎల్ఎన్ మూర్తి, కళ్యాణ రామ్మోహన్‌లు చిట్టిబాబు స్వగృహానికి చేరుకుని నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఓదార్చారు. బందారు చిట్టిబాబు 1936లో జన్మించారు. ఆయన సత్యనారాయణ వరాహాలమ్మ లకు ఐదవ సంతానం. సుమారు తొమ్మిది దశాబ్దాలుగా 400కుపైగా లలిత గీతాలను స్వరకల్పన చేస్తూ కళామతల్లికి ఎనలేని సేవ చేశారు. అప్పట్లో ఆయన గురువులు పేరయ్య శాస్త్రి, బొంపాద రామచంద్రరావు, రామన్న వద్ద శిష్యరికం చేశారు. 1955లో సినీ నటుడు రావి కొండలరావు, తిమ్మరాజు శివరావు సహకారంతో సుకుమార ఆర్కెస్ట్రా నెలకొల్పారు. తిరుపతిలో స్వర్ణోత్సవాలు కూడా నిర్వహించారు. ఆ స్వర్ణోత్సవాల్లో కళామతల్లికి నమో నమో అంటూ స్వరపరచిన తొలి పాటగా నమోదయింది. సినీ రచయితలు దేవులపల్లి, ఆరుద్ర, సినారె, జొన్న విత్తుల, శ్రీకాకుళం దూని ధర్మారావు రచించిన లలిత గీతాలను స్వరకల్పన చేస్తూ హార్మోనియంపై వాయిద్య సహకారం అందించారు. గాయకులు బాలమురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, ఎస్పీ బాలసుబ్రమణ్యం, జానకి, రామకృష్ణ, జి ఆనంద్ తదితరులు సంగీత సార ధ్యంలో పనిచేశారు. గానగంధర్వులు ఘంటసాల భగవద్గీత స్వరకల్పనకి బందారు చిట్టిబాబు సహకారం తీసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సన్మానించారు. 1974లో అప్పటి రాష్ట్రపతి సంజీవరెడ్డి చేతుల మీదుగా బంగారు పతకం పొందారు. 1983లో బాల మురళీకృష్ణ చేతుల మీదుగా కళా ప్రవీణ బిరుదు పొందారు. 1984లో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సభ్యునిగా చిట్టి బాబును నియమించారు. ఈయన కుమారుడు బందారు రమణమూర్తి తబలా వాయిద్య కళాకారుడుగా రాణిస్తున్నారు.

జమ్ముకశ్మీర్‌లో

జవాన్ మృతి

పలాస/వజ్రపుకొత్తూరు, మార్చి 5 (వార్త): జమ్ము కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా కమల్‌కోట్ సెక్టార్ లో బుల్లెట్ తగిలి శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆర్మీ జవాన్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. వజ్రపుకొత్తూరు మండలం అమలపాడు గ్రామానికి చెందిన బచ్చల తిరుపతిరావు 2017 లో ఆర్మీలో చేరారు. ఈ నెల 4న సర్వీస్ రైఫిల్ నుంచి బుల్లెట్ తగల డంతో తీవ్రంగా గాయపడ్డారు. కొంత సేపటికే ప్రాణాలు కోల్పోయారు. తిరు పతిరావు తల్లి చిన్నతనంలో మృతి చెందారు. తండ్రి బీఎన్ఎఫ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు సోదరుడు ఉన్నారు. ఆయన మృతదేహాన్ని గురు వారం స్వగ్రామానికి చేరుకుంటుందని కుటుంబీకులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

పలాస, మార్చి 5(వార్త): రాజు గోపాలపురం చెందిన ఉప్పాడ వసంతలు ఈనెల 4వ తేదీ నుంచి కనిపించడం లేదని టి మేదమ్మ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లా కాశీబుగ్గ హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ తెలిపారు. బార్యూమికాని బయటికి వెళ్లారని అప్పటినుంచి కనిపించడం లేదని ఆమె తెలిపారు. ఈ విషయమై సమీప బంధువులను, చుట్టుపక్క ఉన్న స్నేహితులను విచ్చరించగా ఆచూకీ తెలియలేదని, బుధవారం కాశీబుగ్గ పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లా తెలిపారు. ఆచూకీ తెలిసిన వెంటనే తెలియజేయాలని కాశీబుగ్గ హెడ్ సి రవి తెలిపారు.

పొందూరు సీసీ రోడ్డు నాణ్యతపై కలెక్టర్ సంతృప్తి

పొందూరు, మార్చి 5(వార్త): జిల్లాలోని పొందూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కింద రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు నాణ్యత పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. ఈ రోడ్డు నిర్మాణంలో ఉపయోగించిన ఎం30 గ్రేడ్ కాంక్రీటు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టిల్ దినకర్ పుండ్కర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలోని క్యూసి (క్వాలిటీ కంట్రోల్) ల్యాబ్‌ను ఆయన సందర్శించారుపొందూరులోని కాకర్ల నర్సింగ్ ఇంటి నుండి ముప్పిడి రామారావు ఇంటి వరకు నిర్మించిన ఈ రోడ్డు కోసం 2025 మార్చి 1న కాంక్రీటు కోర్ నమూనాలను సేకరించారు. వాటిని జిల్లా కలెక్టర్ సమక్షంలో బుధవారం క్యూసి ల్యాబ్‌లో పరీక్షించగా, ఐఎస్ 456-2000 నిబంధనల ప్రకారం ఇది ఆమోదయోగ్యమైనదేనని అధికారులు నిర్ధారించారు. జిల్లా కలెక్టర్ స్పష్టిల్ దినకర్ పుండ్కర్ గత వారం (మార్చి 1, 2025) పొందూరు మండలంలో సిసి రోడ్డు పనులను సందర్శించి, కోర్ ఎక్స్‌ట్రాక్షన్ విధానాన్ని పరిశీలించారు. కాంక్రీటు కోర్ ఎక్స్‌ట్రాక్షన్ అనేది నిర్మించిన కాంక్రీటు నుండి ఒక నమూనాను తీసి, దాని బలాన్ని పరీక్షించే పద్ధతి. ఇది రోడ్డు నాణ్యతను నిర్ధారించడానికి ఉపయోగపడుతుంది. ఈ పరీక్ష ఫలితాలను శ్రీకాకుళం పిఆర్ఇఇ (పిఆర్ఐ) డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ (పిఆర్) క్యూక్యూసి సబ్ డివిజన్, శ్రీకాకుళం ధృవీకరించారు. ఎస్.రామకృష్ణ, ఈఈ పిఐయు, పి. శ్రీధర్, ఏఈ, క్యూసిలు కలసి జిల్లా కలెక్టర్ సమక్షంలో ఈ పరీక్షలు పూర్తి చేశారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించిన కాంక్రీటు నాణ్యతపై వారు పరీక్ష ఫలితాలను వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న రోడ్ల నాణ్యతపై, పరీక్షా విధానాలపై ఈ సందర్భంగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ 'పల్లెపండగ' పనులను నాణ్యతతో నిర్వహిస్తున్నందుకు వారిని ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన నిర్మాణాలు చేపట్టడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ రోడ్డు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉందని అధికారులు ధృవీకరించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్యంవంతమైన ఆలోచనతో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీకాకుళం, మార్చి 5(వార్త): స్థానిక ఇల్లిసిపురంలో గల బ్రహ్మకుమారిస్ సేవకేంద్రం నందు, మానవత స్వచ్ఛంద సేవా సమస్త, బ్రహ్మకుమరిస్ సంయుక్తంగా ఈ నెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళాదినోత్సవాణ్ని పురస్కరించుకొని, మహిళలకు ఆరోగ్య భద్రతలు, సూచనల కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, పరివారం ఆరోగ్యంగా ఉంటుందని, మహిళల ఆరోగ్యమే మహా సంపద అన్న ఉద్దేశంతో, స్త్రీల సమగ్ర ఆరోగ్య సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యఅతిథిగా ఒరిస్సా రాష్ట్రం నుండి బరంపురంలో స్త్రీలకు వైద్య సేవలు అందిస్తున్న గైనకాలజిస్ట్ కుమారి డాక్టర్. సంధ్య శ్రీ పండా పాల్గొని మాట్లాడుతూ, బ్రహ్మకుమారి జయలక్ష్మి సోదరి ఆహ్వానించి, వారి ద్వారా ఈ కార్యక్రమాన్ని చెయ్యటం హర్షణీయమని, ఆరోగ్యంవంతమైన ఆలోచనతో, సకారాత్మక ఆలోచనతో, శారీరక అనారోగ్యం పైన విజయం ఎలా సాధించాలో వివరించారు. అన్నింటికీ మూలం మనలో ఉండే భయమని, భయాన్ని విడిచి పెడితే రోగం మనల్ని విడిచి పెడుతుందన్నారు. అనారోగ్యంగా ఉన్నాననే భావన ఉండకూడదని, అప్పుడే మనందరం ఆరోగ్యంగా ఉండగలమన్నారు. నేటి ప్రకృతి ఎలా ఉందో దాని ప్రభావంతో శరీరం అనేది నడుస్తుందని, ప్రకృతి అనుకూలంగా శరీరం ఆధారపడుతుందని, శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మనసును మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. భయం యొక్క సంకల్పం మనలో ఉంటే రోగాన్ని మరింత పెంచుతుందని, అందుకు, ప్రతి ఒక్కరము శారీరకంగా ఏ చిన్న వ్యత్యాసం వచ్చినా ఏమైందో అన్న భయాన్ని వీడాలన్నారు. భయాన్ని జయిస్తే రోగాన్ని జయించగలమని , మానసిక , ఆంతరిక వికారాలైన ఈర్ష్య ,ద్వేషము, వార్వలేని తనము, ఇట్లాంటి విషపూరితమైన వికారాలు అవగుణాలు సూక్ష్మమైనవి విడిచి పెడితే ,ఏ వైరస్ కూడా మనల్ని ఏమీ చేయలేదని, వైరస్ కన్నా వికారాలు ప్రమాదకరమైనవి అంటూ చక్కనైన, అర్థవంతమైన, సారవంతమైన, మహిళలకు ఉపయోగపడే సూచనలిచ్చారు. విశాఖపట్నం నుండి డాక్టర్ మని భూషణ్ , టీవీ టూరిజం ప్రొడ్యూసర్ లు ఆరోగ్యంపై పలు సూచనలందించారు. మానవతా స్వచ్ఛత సంస్థ చైర్మన్ విష్ణుమూర్తి మాట్లాడుతూ మహిళా దినోత్సవ శుభ సందర్భంగా, ముందుగా వైద్యరాలైన సంధ్య శ్రీ పండుకు, పుష్పగుచ్ఛం ,పండ్లతో, మానవతా కందువాతో, సత్కరించి ,గౌరవించి, అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, మానవతా వైస్ ప్రెసిడెంట్ అరుణ, బ్రమ్మ కుమారీలు తదితరులు పాల్గొన్నారు.

సార్.. రక్షణ కల్పించండి

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆందోళన

మెళియాపుట్టి, మార్చి 5(వార్త): మాకు రక్షణ కల్పించండి అంటూ విద్యార్థులు ఆందోళన చేశారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రక్షణ గోడ లేకపోవడంతో తీవ్ర సమస్యలు తలెత్తున్నాయని పాఠశాల ఆవరణలో విద్యార్థినులు బుధవారం ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా విద్యార్థినులు మాట్లాడుతూ, పాఠశాలకు రావాలంటే భయమేస్తోందని, పలువురు ఆకతాయిలు పాఠశాలకు వచ్చి, వెళ్లే సమయంలో ఇబ్బంది పెడుతున్నారని, అంతేకాకుండా బయట వ్యక్తులు సైతం పాఠశాల సమయంలో పాఠశాలలోకి ప్రవేశిస్తున్నారని, దీంతో తమకు చాలా కష్టంగానుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇటీవల జరిగిన తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో కూడా స్థానిక నాయకులు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు తమ సమస్యను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బూరగాన చినబాబు స్థానిక ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పాండాకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు.

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మంజూరు చేయండి

-అసెంబ్లీలో మరోసారి గళం విప్పిన ఎమ్మెల్యే మామిడి

పాతపట్నం, మార్చి5(వార్త): రాష్ట్రంలోనే పాతపట్నం నియోజకవర్గం భౌగోళి కంగానూ, అభివృద్ధిలోనూ అత్యంత వెనుకబాటుకు గురికావడంతో పాటు ఇక్కడ సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం మరియు వ్యవసాయాధారిత నియోజకవర్గం కావడంతో అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే స్తోమత ప్రజలకు లేదు కనుక మా నియోజకవర్గంలో అన్ని సదుపాయాలతో కూడిన పంద పడకల గల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేయాలని అసెంబ్లీ ప్రశ్నత్తరాల సమయంలో స్పీకర్ ద్వారా మంత్రిని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కోరారు.

విద్యార్థినులకు చిత్రలేఖనం పోటీలు

శ్రీకాకుళం, మార్చి 5(వార్త): జిల్లాలో వివధ పాఠశాల విద్యార్థినులకు చిత్రలేఖనం(పెయింటింగ్) పోటీలు జిల్లా పోలీసు అధికారులు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి జిల్లా ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు, రానున్న మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో జరుగుతున్న మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది పాఠశాలల సందర్శించి విద్యార్థులతో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థినులకు మహిళ చట్టలు,లింగ సమానత్వం గురించి మరింత అవగాహన కల్పించారు.విద్యార్థినులు తమ సృజనాత్మకతను ఉపయోగించి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే చిత్రాలను గీశారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులను ప్రోత్సహిస్తాయి మరియు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి అని పేర్కొన్నారు.మహిళల భద్రతకు పోలీసుల సహాయం కొరకు, దయల్ 100 లేదా 112 కు ఫోన్ చేయడం.సైబర్ నేరాలపై పోలీసులను సంప్రదించాలన్నారు.

ఆస్తిపన్ను వసూలులో అశ్రద్ధ వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవు

-మున్సిపల్ కమిషనర్ రామారావు

పలాస, మార్చి 5(వార్త): ఆస్తిపన్ను వసూలులో అశ్రద్ధ వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు హెచ్చరించారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం లో ఆస్తి పన్ను వసూలు పై రెవెన్యూ సిబ్బంది, అన్ని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలతో బుధవారం మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అందరు అడ్మిన్ కార్యదర్శులు ఆస్తి పన్ను వసూలు ను శత శాతం పూర్తి చేయాలని, సరరు ఆస్తి పన్ను వసూలు లో సిబ్బంది ఎవరైనా అలసత్వం వహించి నా, భాధ్యతా రాహిత్యంగా వ్యవహరించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ ఆస్తి పన్ను చెల్లింపు లో పట్టణ ప్రజలు సహకరించి పట్టణాభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఆస్తి పన్ను చెల్లింపులో ప్రజలు ఎవరైనా సహకరించక పోయినట్లైతే అలాంటి మొండి బకాయిదారుల ఇంటి కుళాయి కనెక్షన్స్, విద్యుత్ కనెక్షన్ తొలగింపు, డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ తీసుకోకపోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్ 1965 ప్రకారం జప్తు చేయడం కూడా జరుగుతుందని తెలియజేశారు. తాత్కాలిక ఆక్రమణ పన్నులు, డిస్పే డివైస్ పన్నులు, ఎంటర్టైన్మెంట్ పన్నులు ప్రజలు సకాలంలో చెల్లించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో మునిసిపల్ రెవిన్యూ అధికారి అమర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అప్పలస్వామి, అన్ని సచివాలయంల అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

8న డాక్టర్ బెస్త కామేశ్వరరావుకు సన్మాన సభ

మందస, మార్చి 5(వార్త): వ్యవసాయ, సామాజిక, ఆధ్యాత్మిక రంగాలలో విశేష కృషి చేసిన రైతు బెస్త కామేశ్వరరావు ఇటీవల డాక్టరేట్ అందుకున్నారు. మహేంద్ర రైతు సంఘం స్థాపించి, అధ్యక్షునిగా ఉంటూ అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారు. మందస మండలంలోని జిల్లుండ గ్రామానికి చెందిన ఆయన స్వతహాగా రైతు. రైతుల సేవకునిగా, రైతు సమస్యల సాధకునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న కామేశ్వరరావు సేవలకు డాక్టరేట్ దక్కడంతో ఆయనను ఘనంగా సన్మానించడానికి రైతులు సిద్ధమయ్యారు. కామేశ్వరరావు సేవాతత్పరతకు గౌరవ డాక్టరేటు ఇచ్చిన సందర్భంగా ఈ నెల 8న శనివారము ఉదయం 10గంటలకు మందస పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనము(మహేంద్ర సినిమా హాలు ప్రక్కన)లో మహేంద్ర రైతు సంఘము ఆధ్వర్యంలో సన్మాన సభ జరుపనున్నట్టు సంఘం ప్రతినిధులు చెప్పారు. విజయవంతం చేయాలని వారు కోరారు.

కన్నబాబుతో ఎమ్మెల్సీ నర్తు భేటీ

శ్రీకాకుళం, మార్చి 5(వార్త): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ చిన్న శ్రీనుతో శ్రీకాకుళం నియోజకవర్గ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు బుధవారం భేటీ అయ్యారు. ఈ మేరకు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కౌన్సిల్ లో జరుగుతున్న చర్చల పైన కాసేపు మాట్లాడుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కన్నబాబుకు సంబంధించిన శాఖకు సంబంధించిన అంశాల పైన ఈరోజు స్పెషల్ మెన్షన్ లో మాట్లాడినట్టు కన్నబాబుకు శాసన మండలి సభ్యులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం లేదని ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మాత్రికి రామారావు వివరించారు.

వైసీపీ సమాచార హక్కుచట్టం విభాగం అధ్యక్షునిగా సీర

మందస, మార్చి 5(వార్త): మందస మండలంలోని జిల్లుండ పంచాయతీ డిమిరియా గ్రామానికి చెందిన సీర ప్రసాద్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం విభాగం అధ్యక్షునిగా నియమితులయ్యారు. వైస్ ఎంపీపీగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రసాద్ కు పార్టీ మరో అదనపు బాధ్యత అప్పగించింది. సామాజికపరంగా ఆయనకు మంచి పేరుంది. ప్రసాద్ మామయ్య పడిశ బాలకృష్ణ పేరుమోసిన న్యాయవాది. సోదరుడు సీర నాగభూషణంకు కూడా న్యాయవాది వృత్తిలో మంచి పేరుంది. దీంతో పార్టీ సమాచారహక్కుచట్టం అధ్యక్షునిగా నియమించింది. సీర ప్రసాద్ సేవలను గుర్తించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక చొరవతో ఈ పదవికి ఆయనను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ 'వార్త'తో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అధ్యక్షునిగా తనపై ఎంతో నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి కత్తిమీద సాములాంటిందని, న్యాయవాదుల కుటుంబం కావడంతో న్యాయం చేస్తానన్నారు. పార్టీ పునఃవైభవానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఆర్టీఐ అధ్యక్షునిగా నియమితులైన ప్రసాద్ కు పలువురు అభినందనలు తెలిపారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

వంగర, మార్చి 5(వార్త): అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా రాజాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో మడ్డువలస అంగన్వాడీ కార్యకర్త షావుకారి మీనా కుమారి ఆధ్వర్యంలో మహిళా హక్కులపై కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. మహిళలకు హక్కులపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలపై వివరించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

అరసాడలో పూడుకుపోయిన కాలువలు

వంగర, మార్చి 5(వార్త): వంగర మండలంలోని అరసాడ గ్రామంలో కొన్ని నెలలుగా కాలువలు పూడిక తో నిండి ఉండడంతో పాటు, కాలువలన్నీ దుర్గంధ భరితంగా ఉండటం వలన గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న కాలువలు పూడికలు తీసి దోమలు బెడద నుంచి దుర్గంధం నుంచి తప్పించి ప్రజలు ఆరోగ్యాలు కాపాడాలని కోరుతున్నారు.

భద్రాద్రి రాముని కళ్యాణానికి మందస తలంబ్రాలు

మందస, మార్చి 5(వార్త): భద్రాచలంలోని శ్రీరాముని కళ్యాణానికి ధాన్యాన్ని తలంబ్రాలుగా మార్చే తంతు మందసలో జరిగింది. భద్రాద్రిలోని సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు అవసరం. దీని కోసం ధాన్యం పొట్టును చేతులతో తీసి, తలంబ్రాలుగా మార్చుతారు. ఈ ధాన్యం భద్రాచలం నుంచి ప్రత్యేకంగా మందసకు వచ్చాయి. విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మందస బస్టాండ్ సమీపంలో గల దుర్గామాత ఆలయంలో జరిగింది. భక్తులు ధాన్యాన్ని చేతులతో ఒలిచి, తలంబ్రాలుగా మార్చారు. ఇవి మళ్లీ భద్రాద్రి చేరుతాయని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో బెస్త కామేశ్వరరావు, చంద్రమౌళి, జగదీష్ పండా, తెలుకుల సురేష్, సింహాచలం, పూర్ణ, భీమసేను, అర్జున్, లక్ష్మణ్, సునీల్, ప్రేమిల, కమల, సునీత, హర్షిని తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-ఐటీడీఏ సీతంపేట పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి

-ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన పీఓ

-విద్యార్థులకు సూచనలు, సలహాలు

మందస, మార్చి 5(వార్త): మందస మండలంలోని టీపి ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఇటీవల నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల యొక్క జవాబు పత్రాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు అందించారు. బోధనను మరింత మెరుగు పరుచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. వసతి గృహ గదులు శుభ్రంగా లేవని, ప్రతిరోజు శుభ్రం చేయాలని సూచించారు. మందస మండలంలోని సిరిపురం పీహెచ్ సీని ఐటీడీఏ పీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీలో ఓపీ రికార్డులు పరిశీలించారు. రక్త పరీక్షల ల్యాబ్ ను పరిశీలించారు. ప్రసవాలకు సంబంధించిన క్యాలెండర్ ను పరిశీలించి, పీహెచ్ సీలో ప్రసవాల సంఖ్యను పెంచాలని అన్నారు. అదే విధంగా పిహెచ్ సీలో ప్రహరీ గోడ సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం చిన్న కోస్తా ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో ఫ్యాన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలకు డ్రైనేజీ కాలువ మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎంలు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే అభివృద్ధి

రణస్థలం, మార్చి 5(వార్త): మహిళా సాధికారతే అసలైన అభివృద్ధి అని శ్రీకాకుళం ఎస్.డీ.పీ.ఓ సీహెచ్ వివేకానంద అన్నారు. జె.ఆర్.పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.అవతారం ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో నాలుగు మండలాల ఉమెన్ కానిస్టేబుల్, మహిళా పోలీసులు (పోలీస్ మహిళా సిబ్బందికి ఋదధారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రణస్థలం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పి వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. అవకాశాలని అందిపుచ్చుకొని తమ కుటుంబంతో పాటు సమాజంలోనూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాలని సూచించారు. అన్ని రంగాలతో పాటు పోలీస్ శాఖలో కూడా మహిళలు అధికంగా సేవలందించడం సంతోషదాయకం అని ప్రశంసించారు. జె.ఆర్.పురం సి.ఐ అవతారం మాట్లాడుతూ మహిళల హక్కులు, చట్టాలు వివరించారు. స్త్రీయ రక్షణ పెంపొందించుకోవటానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు, ప్రత్యేక దినోత్సవాలు జరపడం వల్ల ఒత్తిడి తగ్గి మానసికోల్లాసం పెంపొందుతుంది అన్నారు. క్షేత్రస్థాయిలో మహిళా పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను సూచించారు . ప్రత్యేక ప్రతిభ కనబరిచిన జి.ఎం. ఎస్.కె.లకు మూడు నెలలకు ఒకసారి ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె ఆర్ పురం, లావేరు, జి.సిగడాం , ఎచ్చెర్ల స్టేషను ఎస్సైలు ఎస్.చిరంజీవి, సందిఫ్ కుమార్, మధుసూదనరావు, ఎంపీడీవోలు ఈశ్వరరావు, పి.వెంకట్ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారులను పూర్తి చేయాలి

పలాస, మార్చి 5(వార్త): గ్రామీణ ప్రాంతాల రహదారులను పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పూర్తి చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. బుధవారం ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. పండక్కు పల్లెలకు వచ్చిన ప్రజలు పూర్తిగాని రహదారులను చూసి ఆందోళన చెందుతున్నారని వాపోయారు. గతంలో తీసుకుని నిర్ణయాన్ని అమలు చేయాలని, అసంపూర్తిగా ఉన్న రహదారులను పూర్తి చేసి కూటం ప్రభుత్వం తీసుకుంటే గ్రామీణ రహదారులకు పూజ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ మరింత సరళం

- సుడా చైర్మన్ కొరికాన రవికుమార్

శ్రీకాకుళం, మార్చి 5(వార్త): శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి కార్యాలయంలో నూతన భవన నిర్మాణ అనుమతుల విధానంపై సమీక్ష సమావేశం జరిగింది. శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్‌పర్సన్ కొరికాన రవికుమార్ అధ్యక్షతన, వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ సమక్షంలో సుడా పరిధిలోని లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్ తో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టెక్నికల్ పర్సన్స్ నుండి వచ్చిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని, వాటిని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు సుడా చైర్‌పర్సన్ తెలిపారు. భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించి, అభివృద్ధిని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుదారులు భవన నిర్మాణ అనుమతులను సులభంగా పొందేందుకు అవసరమైన మార్పులను ప్రతిపాదిస్తామని ఆయన హామీ ఇచ్చారు.నగర, జిల్లా స్థాయిలో సమన్వయంతో అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించిన చైర్‌పర్సన్, నిర్మాణ అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్ ఇచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా అనుమతుల ప్రక్రియలో అవసరమైన మార్పులు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ వీ.ఓ., ఎ.పి.ఓ., జే.పి.ఓ., సుడా అధికారుల బృందం పాల్గొని చర్చలు జరిపారు. సమావేశంలో పాల్గొన్న లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్, భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు అందించారు.

కోర్కెలు తీర్చే కల్పవల్లి..ఎల్లమ్మ తల్లి

-మందస రాజుల హయాంలో ఆలయ నిర్మాణం

-శ్రీనివాసపురంలో జామి యాత్ర

-ప్రతీ ఏటా పెరుగుతున్న భక్తులు

మందస, మార్చి 5(వార్త):కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరున్న జామి ఎల్లమ్మతల్లి జాతర ఈ నెల 7న జరుగనుంది. మందస మండలంలోని మూలిపాడు పంచాయతీలో గల గోపాలపురం–శ్రీనివాసపురం గ్రామాల్లో జామి ఎల్లమ్మతల్లి ఉంది. ప్రతీ ఏటా మహాశివరాత్రి అనంతరం జామి యాత్ర జరుగుతుంది. మందస–సోంపేట మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఎల్లమ్మతల్లిని దర్శించుకుంటారు. మందస ప్రాంతంలోని భక్తులకు ఎక్కువగా కాలినడకనే యాత్రకు వెళ్లడం ఆచారంగా వస్తోంది. ఈ సందర్భంగా శ్రీనివాసపురంలో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మంజూష సంస్థానాన్ని మహారాజులు పరిపాలన నుంచే యాత్ర ఇక్కడ కొనసాగుతోంది.

స్థల పురాణం

ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాలకు సంబంధించి మంజూష(మందస) కేంద్రంగా రాజులు పరిపాలించేవారు. అప్పటిలో ఈ ప్రాంతంలో ఒక తెల్లని నాగుపాము ఈ ప్రాంతంలో సంచరించేదట. ఎవరికీ హాని తలపెట్టని నాగుపాము ప్రస్తుతం ఉన్న పుట్టలోకి వెళ్లి, వస్తుండేది. కొంతకాలం తరువాత నాగుపాము క్రమేపి అంతర్ధానమైందని దీంతో ఈ పుట్టవద్ద మందస రాజులు 1890వ ఆలయం నిర్మించారని చెబుతున్నారు. రాజా శ్రీనివాసరాజమణిదేవ్ హాయంలో జామి యాత్ర వైభవంగా జరిగేది. అప్పటి నుంచి గుడి వద్ద జామి యాత్ర జరుగుతోంది. ముడుపులు ఆలయంపైకి విసిరితే భక్తులు కోరిన కోర్కెల ఎల్లమ్మతల్లి కోర్కెలను తీర్చుతుందని భక్తుల నమ్మకం. భక్తులు గుడిపైకి బియ్యం, నాణేలు, పసుపు, కుంకుమలతో కూడిన ముడుపులను విసురుతారు. జామి యాత్ర ఎల్లమ్మతల్లి అని చెబుతున్నప్పటికీ, ఆలయం లోపల పెద్ద పుట్ట మాత్రమే ఉంటుంది. పుట్టకు భక్తులు పూజలు చేస్తారు. గోపాలపురం–శ్రీనివాసపురం గ్రామాలకు సంబంధించిన ఉన్న జామి ఎల్లమ్మతల్లి యాత్రను

ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచే ఆలయ సందర్శన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగతాయి. సాయంత్రం 3గంటల నుంచి జాతర తిరువీధుల మహోత్సవం జరుగుతుందని శ్రీజామి ఎల్లమ్మతల్లి పూజాకమిటీ ప్రతినిధులు తెలిపారు. రాత్రి ఏడు గంటలకు విజయనగరానికి చెందిన ఆర్ఆర్ డాన్స్ ఈవెంట్ నిర్వహించబడుతుందన్నారు. భక్తులు పాల్గొని జామిఎల్లమ్మను దర్శించుకుని, తీర్థ, ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

జి.సిగడాం కేజీబీవీని పరిశీలించిన జీసీడీవో

జి.సిగడాం, మార్చి5(వార్త): గర్ల్‌చైల్డ్ డెవలప్మెంట్ లక్ష్యంగా కేజీబీవీ పాఠశాలల పనితీరును జీసీడీవో సింహాద్రి నీరజ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జి.సిగడాం కేజీబీవీ పాఠశాల మౌలిక సదుపాయాలను, తరగతి గదులు, ఆహారం, పరిసరాల పరిశుభ్రత, ఇతర సౌకర్యాలను పరిశీలించినట్లు తెలిపారు. పాఠశాలలో కల్పిస్తున్న వివిధ సదుపాయాలు, విద్య, వైద్యం, రక్షణ, భోజన వసతి, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, మెంటెనెన్స్ , మరుగు పరిసరాల పరిశుభ్రత వంటి తదితర సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం కావాలో వివరించారు. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులు ఏ విధంగా పరీక్షలు రాస్తున్నారో తెలుసుకుని మరింత సమర్థవంతంగా పరీక్షలు రాసే విధంగా పరీక్షా సమయాన్ని ఎలా వినియోగించుకోవాలో వివరిస్తూ మోటివేషనల్ అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ పదవో తరగతి విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సాధించాలని ఆకాంక్షించారు. అమెజాన్ ఫ్యూచర్స్ స్కిల్స్ ఎక్స్టెన్స్ తో ఏడు నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణ యలియస్స్ ఎన్జీవో , సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యం క్లస్టర్ పరిధిలో 25 కేజీబీవీ, 13 ఏపి మోడల్ స్కూల్స్ లో చదువుతున్న ఏడు నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రామ్ పై ముందస్తు ప్రణాళిక లో భాగంగా కరికులం తో పాటు మూడు పాఠ్యాంశాలపై , లింక్స్ తో కూడిన అవగాహన, శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాల లో పాల్ లాబ్ ద్వారా 30 మంది పిల్లలకు 30 టేబ్ ల తో బేసిక్ లెర్నింగ్ స్కిల్స్ పై అందిస్తున్న శిక్షణ ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం రుచికరంగా అందించడం పై రుచులు చూసి సంతోషం వ్యక్తం చేశారు. కిచెన్ గార్డెన్ చాలా బాగుందన్నారు. అనంతరం ఒకేషనల్ ఫుడ్ ప్రోసెసింగ్ ట్రైనర్స్, ఏ ఎన్ యం విధులు ను పరిశీలించారు. విద్యార్థులలో హెచ్.బి లెవల్ గ్రోత్ హైట్, వెయిట్ రికార్డు లతో పాటు పలు రికార్డు లను పరిశీలించారు. ఎలక్ట్రిసిటీ మెయిన్టెనెన్స్ బిల్లులు, ఇతర బిల్లుల చెల్లింపులు, నిర్వహణ కు సుమారు 3 లక్షల 34వేల నిధులను మంజూరైనట్లు తెలియజేసారు. జీ. సిగడాం కేజీబీవీ పాఠశాల నిర్వహణ బాధ్యత ల పై సంతృప్తి ని వ్యక్తం చేస్తూ ఏన్.వో ఇల్ల ప్రమీల, సిబ్బంది ని అభినందించారు. పదవ తరగతి , ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనభరిచాలని ఆకాంక్షించారు.

ఐఐఐటీలో మెగా క్లీనింగ్ కార్యక్రమం

శ్రీకాకుళం, మార్చి 5(వార్త): రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మెగా స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ, ఏవో ముని రామకృష్ణ గారి పర్యవేక్షణలో క్యాంపస్‌లో ఉన్న తరగతి గదుల భవన సముదాయం చుట్టూ వాలంటీర్లు ప్లాస్టిక్, పేపర్ ను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం వసతి గృహాల చుట్టూ ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. డీన్ మోహన్ కృష్ణచౌదరి, ఎన్.ఎస్.ఎస్ కో – ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి.సింహాచలం, డా.జి.ఈశ్వరరావు, డి.సింధూజ, ఆర్.వద్యావతి, టి.ఆసిరినాయుడు డా.బి.శ్రీధర్, పీఆర్వో మామిడి షణ్ముఖ, వాలంటీర్లు పాల్గొన్నారు.

మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

శ్రీకాకుళం, మార్చి 5(వార్త): మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దా లని, సీజనల్, ఇతర అంటువ్యాధులు విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను రాష్ట్ర అదనపు సంచాలకులు (మలేరియా) డాక్టర్ బి సుబ్రహ్మణ్యేశ్వర్,జిల్లా వైద్యఆరోగ్య అధికారి డా టి వి బాల మురళీకృష్ణ పిలుపునిచ్చారు. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులతో బుధవారం వైద్యరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, అతిసారం, వడదెబ్బ తదితర వ్యాధుల వ్యాప్తి, అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. జిల్లాలో వ్యాధులు విజృంభించకుండా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపైనే ఉందన్నారు. ముఖ్యంగా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంను చైతన్య పరిచి, క్షేత్రస్థాయిలో వివిధ రకాల వ్యాధులను అరికట్టడానికి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎంతమంది వైద్య, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, వారంతా అప్రమత్తంగా ఉంటే, చాలా వరకు వ్యాధులను అరికట్టవచ్చునని స్పష్టం చేశారు. అలాగే యాప్‌లో అప్లోడ్ చేసేటప్పుడు, ప్రభుత్వానికి నివేదికలను పంపించేటప్పుడు ఒకటిరెండు సార్లు సరిచూసుకొని, ఖచ్చితమైన వివరాలను పంపించాలని సూచించారు. వచ్చే వేసవిలో వడదెబ్బకు గురికాకుండా అవగాహనా కార్యక్రమాలు, ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జోనల్ మలేరియా అధికారి శాంతి ప్రభ, జిల్లా మలేరియా అధికారి టీవీ సత్యనారాయణ, స్టేట్ కన్సల్టెంట్ శ్రీకాంత్, డీపీఎంఓ వాన సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రాతలతో

మారని రైతుల గీతలు

-ఏ సర్వే నెంబర్ ఎవరిదో తెలియక గందరగోళం

-తలలు పట్టుకుంటున్న రైతులు- సరి చేయని రెవెన్యూ యంత్రాంగం.

పొందూరు, మార్చి 5(వార్త): పొందూరు మండలంలోని రెవెన్యూ యంత్రాంగం తీరు అగమ్య గోచరంగా తయారయ్యింది. ప్రతీ గ్రామంలోని రైతులు ఎవరి భూమి ఎవరికి వెళ్ళిపోయిందో తెలియక లభో దిభో మంటూ గగ్గోలు పెడుతున్నారు. గత ప్రభుత్వ హయమం లో రీ సర్వే సేసినప్పటికీ వాటి యల్ పి నెంబర్ లు ఎంటర్ చెయ్యరం లో ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం విఫలం కావడం తో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా తయారయ్యాయి. భూమి లేని రైతులకు కూడా 2ఎకరములు 3ఎకరములు భూమి 1బి లలో వస్తుంది. భూమి ఉన్న రైతుల భూములు ఎవరి పేరున వస్తున్నాయో తెలియక గగ్గోలు పెడుతున్నారు. సచివాలయ రెవెన్యూ సిబ్బంది సరిసేస్తారు అనుకున్న రైతులకు నిరాసే మిగులుతుంది. ఏ ప్రభుత్వ కార్యాలయం లో జనాలు లేకపోయినా మండల రెవెన్యూ కార్యాలయం లో ప్రజలు కో కొల్లలు గా వస్తున్నారు. ఎన్ని పనులు మానుకుని రైతులు కార్యాలయం చుట్టూ తిరిగినా వాళ్ల చెప్పులు అరిగిపోతున్నాయి తప్ప వాళ్ల సమస్యలు పరిస్కారం కావడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం సేస్తున్నారు. కాయా కష్టం సేసుకుని నిరంతరం పొట్ట చేతపట్టుకుని జీవనం సాగిజిస్తున్న రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పించు కోవడం సరి కదంటూ విస్తు పోతున్నారు.రెవెన్యూ సమస్యలు సత్వరా పరిస్కారం జరగాలంటే గ్రామ రెవెన్యూ అధికారి విఆర్వో, సెర్వేయర్ ల సహాయంతో ప్రతి రైతు యొక్క భూమి వివరాలు సేకరించి వాళ్ల భూమి ఎవరి పేరున వస్తుందో వాళ్లకు వివరించాల్సిన బాధ్యత గ్రామ రెవెన్యూ అధికారులకు మండలం అధికారులు భాధ్యత లు అప్పచెప్పితే సత్వర పరిస్కారం దొరుకుతుందంటూ వివిధ సర్పంచ్ హోదా గలవారు కోరుతున్నారు. గ్రామ రెవిన్యూ సదస్సుల వలన ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు అలసట వస్తుందే తప్ప పరిస్కారం దొరకదు అంటూ కొందరు రెవిన్యూ అధికారులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ నాయకులు చొరవ తీసుకొని అధికారులకు దిశా నిర్దేశం చేస్తే గ్రామాలలోని రైతులకు ప్రభుత్వంపై భరోసా కలుగుతుందంటూ కోరుతున్నారు. ఇప్పటికైనా నాయకులు చొరవ తీసుకొని పరిస్కారం చెయ్యాలని రైతులు కోరుతున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546